ఊరూరా సద్దుల బతుకమ్మ సంబరాలు

జిల్లా వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామాల్లోని కూడళ్ల వద్ద చెరువుల వద్ద ఉంచి ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : బతుకమ్మ ఆడుతున్న యువతులు, మహిళలు


అడ్డగూడూరు : బతుమ్మ ఆడుతున్న మహిళలు


భూదాన్‌పోచంపల్లి : వంకమామిడిలో బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు


యాదగిరిగుట్ట : బతుకమ్మ ఆడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత


భువనగిరి : బతుకమ్మలకు పూజలు చేస్తున్న మహిళలు


గుండాల : మాసాన్‌పల్లిలో బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు


రాజాపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


భువనగిరి రూరల్ : బతుకమ్మ ఆడుతున్న ఎంపీపీ నరాల నిర్మల


ఆత్మకూరు(ఎం): వీరుల చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


అడ్డగూడూరు : లక్ష్మీదేవికాల్వలో బతుకమ్మలను ఎత్తుకెళ్తున్న మహిళలు


చౌటుప్పల్ : బతుకమ్మ, గౌరమ్మ ప్రతిమను తీసుకెళ్తున్న మహిళలు


మోత్కూరు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మోటకొండూర్‌లో..


చౌటుప్పల్ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


భూదాన్‌పోచంపల్లిలో..


యాదగిరిగుట్ట రూరల్: మహబూబ్‌పేటలో..


బతుకమ్మలతో యువతులు


భువనగిరిటౌన్ : బతుకమ్మ వద్ద పూజలు చేస్తున్న కుంభం కీర్తిరెడ్డి


భువనగిరి : బతుకమ్మ ఆడుతున్న యువతులు


బొమ్మలరామారంలో..


రామన్నపేట: కక్కిరేణిలో..


తుర్కపల్లి: వాసాలమర్రిలో..


భూదాన్‌పోచంపల్లిలో..


భువనగిరి : బతుకమ్మలతో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి వనిత,కుమార్తె మన్విత


వాయినం ఇచ్చుకుంటున్న మహిళలు


బతుకమ్మను చెరువులో వదులుతున్న మహిళ


ఆలేరులోని దుర్గమ్మ గుడి వద్ద..

క్లుప్తంగా

కరపత్రం ఆవిష్కరణ


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 27న భువనగిరిలో నిర్వహించనున్న విశ్వరూప మహాసభ కరపత్రాలను ఆదివారం మండలంలోని జూలూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాసరి మైసయ్య, సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్‌రావు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కోతులారం యాదగిరి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ధనుంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల దేవేందర్, సందెల శ్రీనివాస్, వెంకటేశం, శేఖర్, అనిల్‌కుమార్, సంజీవ, సుధాకర్ పాల్గొన్నారు.

రామచంద్రయ్యకు సన్మానం

మోత్కూరు : బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం రామచంద్రయ్యను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు బీజేపీ నాయకులు ఆదివారం ఆయనను కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ యాదాద్రి జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, మున్సిపాల్టీ అధ్యక్షులు పోచం సోమయ్య, మండల అధ్యక్షులు దీటి సందీప్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు గూడె మధుసూదన్, ఎడ్ల రాము, కొంపెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వీరమల్లు యాదవ్‌కు..

మోత్కూరు : ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఇటీవల డాక్టరేట్ పొందిన మండలంలోని దాచారం గ్రామానికి చెందిన బీమనబోయిన వీరమల్లు యాదవ్‌ను బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ బయ్యాని పిచ్చయ్య, బొడ్డుపల్లి మైసయ్య, వడకాల దయాకర్, దొంతోజు సోమయ్య, మామిడాల యాకేష్, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం కాంగ్రెస్ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోటె మారయ్య, ఉపాధ్యక్షుడిగా బాలగోని కృష్ణగౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండ సంతోష్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా కొండగడప శంకరయ్య, కోశాధికారిగా కోణాల మధును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రేపాక రమేష్, గురజాల అంజిరెడ్డి, గోపగోని సహదేవ్, గురజాల మహేష్‌రెడ్డి, కోణాల మధు, కల్లూరి శివ, కప్పల రవి, బెల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మీడియా సెల్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



మోత్కూరు : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బి.వెంకటేశ్వర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న ఆదివారం నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత రక్తదానం శిబిరం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మహామ్మాయి కాలనీలో ఆదివారం ఎంఎం యూత్ ఆధ్వర్యంలో భోగ బాలకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో భోగ రాములు, భాను ప్రకాశ్, రమేశ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వాహన బారులు

చౌటుప్పల్ : హైదరాబాద్–విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారిపై ఆదివారం సైతం వాహనాల రద్దీ కొనసాగింది. విజయవాడ మార్గంలో వాహనాలు బారులుదీరాయి. దసరా పండుగ నేపథ్యంలో జంట నగరాలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజానీకం సొంత ఊర్లకు వెళ్తున్న క్రమంలో వాహనాల రద్దీ పెరిగింది. రద్దీ కారణంగా జాతీయ రహదారిపై మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల జంక్షన్‌ల వద్ద రోడ్డు దాటేందుకు ప్రజలు, వాహనదారులు అవస్థలుపడ్డారు. వాహనాల రద్దీ ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కొనసాగింది. పట్టణ కేంద్రంలోని సర్వీస్ రోడ్లు పూర్తిగా రద్దీ మయంగా మారాయి. పండుగ సీజన్‌కు తోడు వారాంతపు సంత తోడవ్వడంతో ఆయా రోడ్లపై తీవ్రమైన రద్దీ నెలకొంది. రాకపోకలు సాగించేందుకు అవస్థలుపడాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా పట్టణంలోని జంక్షన్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు విధుల్లో లేని సమయాల్లో రోడ్డు దాటేందుకు వాహనదారులు, స్థానికులు నరకయాతనపడ్డారు.


జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

అసత్య ప్రచారాలు మానుకోవాలి

భువనగిరి రూరల్ : బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని టీజీఏ రాష్ట్ర కార్యదర్శి రావి సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు, కాంగ్రెస్ పార్టీ నందనం గ్రామ శాఖ అధ్యక్షుడు కొండాపురం చంద్రమౌళి హితవు పలికారు. నందనం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరినట్లు వస్తున్న వార్తలు నిరాధారమన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వమే లేదని తెలిపారు. సమావేశంలో గౌడ సంఘం చైర్మన్ మట్ట బాలరాజ్ మాజీ సర్పంచ్ నాగెల్లి సత్యనారాయణ, కొండాపురం గణేష్, మట్ట కుమార్, రచ్చ నాగయ్య, ఆనరాశి రాములు, కొండాపురం బాలరాజు, ఆనరాశి నరసింహ, సురవి కాటం రాజు, సిద్దవోని వెంకటేష్, అల్లం పెల్లి రాములు, రచ్చ మహేష్ మామిడి మల్లారెడ్డి సురవి నరసింహ చేకూరి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించుకోవాలని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు పాటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కె. భూపాల్ రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు సరసాని నర్సిరెడ్డి, వారాల రాంచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

షహీద్ అశ్వఖుల్లా ఖాన్ జయంతి

భువనగిరిటౌన్ : స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ అశ్వఖుల్లా ఖాన్ జయంతిని ఆదివారం ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగాబాబు జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు జావీద్ ఖాద్రి, అబిద్ అలీ, అశ్వాఖ్, అన్వర్, సలాఉద్దీన్, జహెద్, యూసుఫ్, వాహెద్ పాల్గొన్నారు.

అధికారంలోకి రావడం ఖాయం


కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పిట్టల సాయిలు, ఉపాధ్యక్షుడు పెద్ద సిద్దులు, కార్యదర్శి తమ్మలి దశరథ, తమ్మలి కపిల్, కోశాధికారి ఉచ్చంతల స్వామి, కలకుంట్ల సంపత్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

భువనగిరి క్రైం : రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. భువనగిరి మండలం వడాయిగూడెం వద్ద ఆదివారం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్‌కు చెందిన రేవత్‌లాల్ యాదగిరిగుట్ట పరిసరాల్లోని ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పనిచేస్తూ మండలంలోని మల్లాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. పని నిమిత్తం రేవత్‌లాల్ బైక్‌పై యాదగిరిగుట్ట నుంచి రాయగిరివైపు వస్తున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టకు మరో బైక్‌పై వస్తున్న ఇద్దరు యువకులు వడాయిగూడెం చెరువు వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో రేవత్‌లాల్ బైక్‌పై వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రేవత్‌లాల్‌కు తీవ్ర, మరో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. రేవత్‌లాల్‌కు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించిన తర్వాత సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం


రామన్నపేట : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బట్టె క్రిష్ణమూర్తి, యువజన నాయకుడు గోదాసు ప్రవీన్, పెండెం వేణులతో పాటు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం జరిగిన పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. అభివృద్ధి పనులు కొనసాగాలంటే కేసీఆర్ బలపరిచిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీలో చేరినవారిలో ఉప్పల సత్తయ్య, బచ్చయ్య, దినేష్, పోత్కాని ప్రకాష్, నర్సింహ, అశోక్, జానీ, బర్ల సాయికుమార్, గోదాసు తేజ, గంగుల వెంకట్‌రెడ్డి, మల్లేశం, శేఖర్‌రెడ్డి లవనం ఉపేందర్, కాలేరు సత్తయ్య, దస్తారు రవి, నర్రరామచంద్రు, సలీం, కొండ నవీన్, భూపతి నరేందర్, బాలయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం,ఎంపీటీసీ గౌరిగె నర్సింహ, పట్టణఅధ్యక్షుడు పోతరాజు సాయి, సమన్వయకర్త బందెల రాములు, జాడ సంతోష్, వెంకటేశం, కిషన్, సమ్మయ్య, రఘు, రాము, శివ, అంజయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కనుముకుల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు చుక్క వెంకటేశం, మంచాల లింగయ్య, నాయకులు పడమటి పుల్లారెడ్డి, చుక్క శేఖర్, చుక్క బాబు ఆదివారం ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, పాక రమేశ్‌యాదవ్, చుక్క శంకర్, ఐలయ్య, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ.. అభివృద్ధికి అడ్డంకులు


కండువాలు కప్పుతున్న గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అభివృద్ధికి అడ్డంకులని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బొమ్మల రామారం మండలం ప్యారారం, తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామాలకు చెందిన చిమ్ముల మధువర్ధన్‌రెడ్డి, చీర్ల భాను, నవీన్, కోట విజయ్, కోట జాన్సన్, కోట పవన్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం యాదగిరిగుట్టలో ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..60ఏళ్లలో చేయని అభివృద్ధిని ఇప్పుడు అధికారంలోకి వచ్చి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఒకప్పుడు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేవని, నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను మూడో సారి అధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలంతా స్వచ్ఛందంగా కాంగ్రెస్, బీజేపీలకు రాజీనామాలు చేసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్, సర్పంచ్ మెడబోయిన గణేష్, బీరప్ప, మాజీ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, నగేష్, ర్యాకల రమేష్, మధుసూధన్‌రెడ్డి, రాంబాబు, మాదవరం విష్ణు, లావణ్య నారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

బీబీనగర్: బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఎంపీపీ సుధాకర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీఆర్‌ఎస్ మండల శాఖ, కార్యకర్తల, ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి మండల కోర్డినేటర్ జైపాల్‌రెడ్డి, పింగళిరెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ.3.05లక్షల నగదు పట్టివేత

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఆదివారం నగదుతో పాటు చీరలు, ఫ్యాన్‌లు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తుల వద్ద 3.05 లక్షల నగదు లభించింది. అదే విధంగా మరో వాహనంలో 35ఫ్యాన్‌లు, 80చీరలు పట్టుకుని ట్రెజరీ కార్యాలయానికి తరలించామని సీఐ ఎస్.దేవేందర్ తెలిపారు.